



శ్రీలక్ష్మీదేవిలాంటి భార్య దొరికింది. నీకు మంచి జోడి. 'విష్ యూ ఎ హ్యాపీ ఫ్యామిలీ లైఫ్!' దాదాపు ప్రతి ఒకళ్ళూ మ్యారేజి రిసెప్షన్ పార్టీలో ఇదే మాట. అందరూ చెపుతుంటే సుధీర మనసు ఆనందంతో పొంగిపోయింది. కాని మధ్య మధ్యలో సుజిత్ మొహంలో పరధ్యానం కనిపిస్తోంది.

కొత్త వధువు సుధీర మెల్లగా అంది 'ఏమండీ! ఏమిటి ఆలోచిస్తున్నారు. ఎవరైనా ముఖ్యమైన వాళ్ళు రాలేదా' అని.

'ఆఁ అవును ఒక ముఖ్యమైన ఫ్యామిలీని పిలవడం మరచిపోయాను. అదే ఆలోచిస్తున్నాను.' 'అది సరే చూశావా! అందరూ నిన్ను మహాలక్ష్మి అన్న వాళ్ళేగాని నన్నెవరూ మహావిష్ణువు అనడం లేదు' అన్నాడు సుజిత్ నవ్వుతూ.

'మీకు నాలుగు చేతులు శంఖం గద చక్రం లేవుగదా అందుకు' సర్లేండి మీ అల్లుడు సాక్షాత్తూ మహావిష్ణువే అని మా నాన్నకు చెప్పి డబుల్ కాట్‌కు బదులు ఒక పెద్ద పామును పక్కగా మనకు ఇమ్మంటాను. అయితే ఎల్లకాలం నేను పడుకోకుండా మీ పాదాల వద్దే కూర్చొని ఉండాలంటే మాత్రం నా వల్ల కాదు సరేనా! అని చిలిపిగా నవ్వింది.

సుజిత్ కూడా నవ్వి రిలాక్స్ అయ్యాడు.



ఒక వెన్నెల రాత్రి మనోహరమైన నదీ తీరం. రెచ్చగొట్టిన వర్షిణి అందం. ఉప్పొంగిన అనురాగ ఝరి వెరసి సుజిత్, వర్షిణి నైతిక హద్దులు దాటేలా చేశాయి. కొంచెం సేపు ఇద్దరూ బాధపడ్డారు.

వర్షిణి అంది 'సుజిత్! నీవెంత మంచివాడివి. నాకూ బాధగా ఉన్నా నాకన్నా నీవే ఎక్కువ బాధపడుతున్నావ్. నీవు నిజంగా చాలా సిన్సియర్ అండ్ సెన్సిటివ్. ఐ లైకిట్ వెరీమచ్. సుజిత్ నీకు ఎప్పుడో ఇల్లు వదలి వెళ్లిపోయిన అక్కయ్య తప్ప ఎవరూ లేరన్నావ్. నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి మా నాన్నను ఆయన ఆస్తిని వదలి రావడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇక వర్రీ ఎందుకు.... ప్లీజ్ బాధపడకు, ఈ సంఘటన మన పెళ్లికి నిశ్చితార్థంగా భావిద్దాం సరేనా!' అని.

కాని సుజిత్ 'వర్షిణీ ఈ రోజే మీ నాన్నతో మాట్లాడి మన తప్పు దిద్దుకుందాం. లేకుంటే నాకు మనశ్శాంతి ఉండదు' అంటూ లేచాడు.

'నో! నో! సుజిత్. రేపు నేను నీకు ఫోన్ చేస్తాను. నాలుగు గంటలకు వచ్చెయ్యి. ఈలోగా నేను మా డాడీతో మాట్లాడుతాను. ఆయన నా మాట కాదనడు. ఇటీవల ఆయన ఏమన్నాడో తెలుసా 'బేబీ! మనల్ని ఎవరూ విడదీయలేరు. చివరకు నీ పెళ్లి విషయంలో కూడా. నీవు పేదవాడ్ని ప్రేమించినా ఒప్పుకుంటాను' అని. కాబట్టి ఏమీ ప్రాబ్లం ఉండదు. రెడీగా ఉండు.... ఓ.కే' అంది వర్షిణి అద్దాలు పెట్టుకుంటూ.

మరురోజు ఉదయం పదకొండు గంటలకే వర్షిణి తండ్రి భరద్వాజ్ సుజిత్ ఇంటికి వచ్చాడు.

సుజిత్ సంభ్రమంతో 'రండి! కూర్చోండి' అని పాత కుర్చీ చూపించాడు.

భరద్వాజ్ ఇల్లంతా పరికించి 'మీరేనా సుజిత్' అన్నాడు సూటిగా చూస్తూ.

సుజిత్ తల ఊపాడు.

'సరే! నేను ఏ విషయం మీద వచ్చానో నీవు ఊహించే ఉంటావు. నాకు సముద్రమంత ఆస్తి, హిమాలయమంత హోదా ఉన్నాయ్. అతి సామాన్యుడివిగా కనిపించే నీకు కన్యాదానం చేసే మనసుకూడా ఉంది. కాని ప్రతి మనిషికీ ఉన్నట్లే నాకూ ఒక పరిమితి ఉంది. నాకు కులం పట్టింపు కూడా లేదు. కాని నా అల్లుడు కనీసం మంచి పేరున్న లేదా మచ్చలేని వంశం గలవాడై ఉండాలి అని నా ఉద్దేశ్యం. దాని విషయంలో మాత్రం రాజీపడబోను. మరొక విషయం నాకు అబద్దాలంటే మరీ కోపం. నిజమే చెప్పాలి. ఇప్పుడు చెప్పండి మీ వాళ్లెవరు? ఎక్కడున్నారు ఏం చేస్తుంటారు? సూటిగా అడిగాడు భరద్వాజ్.

సుజిత్‌కు పిడుగు పడినట్లయింది. ఏం చెప్పాలి అనుకుంటుండగానే....

ఇంతలో సుధీర గర్ల్ ఫ్రెండ్ ఒకరు 'పాత కాలం వారిలా మీరిద్దరూ ఏడాదిలో ముగ్గురు కావాలని కోరుకోను, కనీసం కొన్నేళ్లు హ్యాపీగా గడిపి నిదానంగా పేరెంట్స్ కండి అంతవరకూ సీతారాముల్లా ఉండండి' అంది.

సుధీర సిగ్గు పడుతూ నవ్వింది. కాని సుజిత్ అవమానంతో సిగ్గు చెందాడు. అంతరాత్మ సూదిలా గ్రుచ్చింది. ఆలోచనలు తేనెటీగల్లా ముసురుకున్నాయ్. నిజానికి తనెప్పుడో పెళ్లి కాకుండానే తండ్రి అయ్యాడు. ఆ అన్యాయాన్ని సరిదిద్దుకోవాలని వర్షిణి జీవితాన్ని బాగు పరుద్దామని ఎంత ప్రయత్నించినా వీలుకాకుండా సుధీరను చేసుకోవడం విధి లీల కాక మరేమిటి? వర్షిణి తనకు తాను అన్యాయం చేసుకొని తననెందుకు దోషిని చేయాలి....

✲ ✲ ✲

భరద్వాజ్ కటువు కంఠంతో అన్నాడు 'నిజాలే చెప్తున్నారు. త్వరగా చెప్పిందే నిజం అని నా నమ్మకం.'

సుజిత్‌కు భరద్వాజ్ వైఖరి చాల కోపం తెప్పించింది. అయినా ప్రేమ కోసం ఎన్నో బాధలు అవమానాలు భరించాలి అనుకున్నాడు. 'మా నాన్న అమ్మ చిన్నప్పుడే పోయారు. నన్ను మా అక్క పెంచింది. నా అంటూ చెప్పుకోవడానికి ఆమె ఒక్కతే ఉంది' అన్నాడు నింపాదిగా.

'ఆమె ఎక్కడుంది?'

భరద్వాజ్ ఆ ప్రశ్న ఎందుకు వేశాడో సుజిత్‌కు అర్థం కాలేదు. పైగా ఆయన కళ్లు మెటల్ డిటెక్టర్లలాగా లై డిటెక్టర్లలాగా పని చేస్తున్నాయ్. సుజిత్ ధైర్యం చేసి ఊపిరి తీసుకొని అన్నాడు.

'ఆమె ప్రేమ వివాహం చేసుకొని ఎక్కడికో వెళ్లిపోయింది. ఇప్పుడామె ఎక్కడుందో నాకు తెలియదు' అన్నాడు.

భరద్వాజ్ మొహం ఏహ్యంగా మారింది. 'ఆమె నిజంగా అందరిలా కాపురం చేస్తుంటే మీకెందుకు అడ్రస్ తెలియదు?' అని దబాయిస్తుంటే తుఫానులో నావలా సుజిత్ మనసు కల్లోలితమైంది.

ఆందోళనతో కోపంతో కళ్లు ఎర్రగా మారి గొంతు పూడుకుపోయింది. సుజిత్ తెప్పరిల్లుకొని చూచేలోగా భరద్వాజ్ లేడు. సుజిత్ మనసు కీడును శంకించింది. వర్షిణి నుండి ఎలాంటి కబురూ లేకపోవడం సుజిత్‌ను ఇంకా బాధించింది. వర్షిణి ఇంటికి వెళ్లినా వాచ్‌మన్ ఇంటిలోకి పంపలేదు. ఫోన్ చేస్తే వర్షిణి తప్ప ఎవరెవరో తీసుకుంటున్నారు. ఒకసారైతే భరద్వాజ్ తీసుకొని వార్నింగ్ ఇచ్చినట్లు మాట్లాడటంతో ఆ సాహసం చేయలేక పోయాడు మళ్లీ. రెండు రోజులు వర్షిణి



## గుర్తింపు


*"నాకో గుర్తింపు కావాలి" అంటూ ఈ మధ్య శిల్పాశెట్టి తెగ బాధ పడిపోతోంది. దక్షిణాది భాషల్లో చేసినా, ఉత్తరాది భాషా చిత్రాలు చేసినా అందరూ తనను ఉపయోగించుకొనేవారే కాని తనకుపయోగపడేవారు ఎవరూ లేరంటోంది.*

*(ఉపయోగపడ్డం అంటే ఎలా?)*

ఇంటి చివర మలుపులో కాపు వేసినా వర్షిణి తారసపడలేదు. భరద్వాజే ఒకసారి ఉరిమి చూడటంతో అదీ మానుకొని కేవలం వర్షిణి ఉత్తరం కోసం ఎదురుచూడసాగాడు.

కొన్నాళ్లకు పోస్టు ద్వారా ఒక శుభలేఖ అందింది. వధువు వర్షిణి వరుడు మాత్రం తను కాదు 'శశాంక' అని ఉంది. సుజిత్‌కు ఓర్చుకోలేని బాధతో పాటు విపరీతమైన ఆశ్చర్యం వేసింది.

శశాంక వర్షిణికి మేనమామ కొడుకు. మేనమామ పద్మరాజు అంటే వర్షిణికి వళ్లుమంట. అతడు కలగంటున్నట్లు ఏ పరిస్థితుల్లో అతని కోడలు అయ్యే ప్రసక్తి లేదని ఆ విషయం




పద్మరాజుతో శశాంకతో వర్షిణి మొహం వాచేలా చెప్పినట్లు తనతో ఎన్నోసార్లు చెప్పింది. మరిప్పుడు ఎందుకు చేసుకుంటోంది. బహుశా తండ్రి బలవంతం మీదే చేసుకుంటోందా?

సుజిత్ ఆవేశం పట్టలేక ఎన్నోసార్లు ఫోన్ చేస్తే చివరికి ఒకసారి వర్షిణి పలికింది.

'వర్షిణి ఏమిటిది? నీ ప్రేమలేఖ కోసం ఎదురుచూస్తున్న నాకు శుభలేఖ పంపావు. ఇది నిజమా లేక గమ్మత్తు కోసం అలా చేశావా ప్లీజ్ చెప్పు వర్షిణీ....!' అన్నాడు గద్గద స్వరంతో.

ఆమె గుక్క తిప్పుకోలేక ఏడవడం వినిపించింది.

'అయ్యో వర్షిణీ! ఏం జరిగిందో చెప్పు. నాకు తెలుసు ఈ పెళ్లి మీ నాన్న నీకు బలవంతంగా జరిపిస్తున్నాడు కదూ! నీవు ఊ అంటే ఎక్కడికైనా వెళ్లిపోదాం. మా అక్కయ్య ప్రేమించి బావతో పారిపోవడానికి నేనెలా బాధ్యుణ్ని. మా అక్క శీలాన్ని ఆయన అనవసరంగా అనుమానించి మన ప్రేమను కాదనడం ఏం న్యాయం చెప్పు.'


వర్షిణి అతి కష్టంపై గొంతు పెగల్చుకొని మాట్లాడింది.

'సుజిత్! అర్హత లేకపోయినా నన్ను క్షమించు. ఈ పెళ్లి నా అంగీకారంతోనే జరుగుతోంది. ఫోన్‌లో అన్ని వివరాలూ మాట్లాడే వీలు లేదు. నాకు మిమ్మల్ని చేసుకొనే అదృష్టం లేదు. అందుకు నేనెంతో కుమిలిపోతున్నాను. ప్రస్తుతానికి నేను చెప్పగలిగేది ఇంతే. మరో రెండు రోజుల్లో వివరంగా ఉత్తరం వ్రాస్తాను. ఈలోగా ఫోన్ చేయకండి. మా నాన్న తీస్తే బాగుండదు. ఉంటాను.. ఎప్పటికీ టా...టా...' ఏడుస్తూ ఫోన్ పెట్టేసింది.

ఉత్తరం అందే వరకూ సుజిత్ గుండె సెగల్ని సిగరెట్ పీకలతో జతచేసి నిరాహార దీక్షతో దీక్షగా చింతిస్తూ గడిపాడు. భరద్వాజ్ వర్షిణి పెళ్లి తనతో జరిపించకపోవచ్చు. కాని కూతురుకు ఇష్టం లేని సంబంధం ఎందుకు జరిపిస్తున్నాడు. వర్షిణి ఏ పరిస్థితుల్లో ఒప్పుకొని ఉంటుంది. ఎంత ఆలోచించినా అంతు తేలలేదు.

అనుకున్నట్లే ఉత్తరం వచ్చింది. సుజిత్ ఆత్రంగా చించి చదివాడు.

'డియర్ సుజిత్! నిన్ను పెళ్లి చేసుకోలేనందుకు క్షమాపణ అడిగే అర్హత కూడ లేదు నాకు. నేను నీకు అన్యాయం చేయడమే గాదు. నాకు నేను వెయ్యి రెట్లు అన్యాయం చేసుకున్నాను. నీకు తెలుసు మనమధ్య భార్యా భర్తల బంధం కూడా ఏర్పడి ఉందని. మామూలు పరిస్థితిల్లో నేను నా మనసును ఎందుకు చంపుకుంటాను. మన పెళ్లి మా నాన్న పెట్టిన అభ్యంతరం వలన ఆగిపోలేదు. ఆ విషయంలో మా నాన్నకు మొహం వాచేలా



## విరహం

*"డినోకీ నాకు మధ్య మనస్పర్ధలు వచ్చిన మాట నిజమే! అయితే గొడవలు పడ్డాకే మాకు ఒకరిమీద ఒకరికి మరింత ప్రేమ పెరిగింది. ఇద్దరం ఒకర్ని విడిచి ఒకరం వుండలేకపోతున్నాం" అంటోంది బిపాసాబసు. (డినో అపకారికి ఉపకారం చేయడమే నిజమయిన మగవాడి లక్షణం అంటున్నాడు. ఎంజాయ్ చేయడం అపకారమా?)*

సమాధానం చెప్పాను.

అసలు విషయం ఏమంటే మా మామయ్య అంటే మా నాన్న బావమరది మా నాన్నను బ్లాక్ మెయిల్ చేసి ఈ విధంగా తన కొడుకు శశాంకకు నన్ను కట్టబెట్టే ఘోరానికి పూనుకున్నాడు. మా ఆస్తిని కాజేయాలని ఎప్పటి నుండో ఆయన కాచుకొని ఉన్నాడు. వాళ్ళు మన ప్రేమ విషయం కనిపెట్టి మా నాన్నకు నీ మీద మనసు విరిగేలా చేసేందుకు పరిశోధన చేశారు.

మా మామయ్యకు లేని వ్యసనం లేదు కదా! దురదృష్టవశాత్తూ ఆయన మీ అక్కయ్యను వేశ్యగా కలుసుకున్నట్లు (నిజమెంతో తెలీదు) చెప్పాడు. ఎలా సంపాదించాడో గాని నీవు మీ అక్కయ్య ఉన్న ఫోటో కూడా మా నాన్నకు చూపించాడట. అందుచేతనే మా నాన్న ఆ రోజు ఆ విషయమై నిన్ను గుచ్చి గుచ్చి అడిగాడు. నీవు ఖచ్చితంగా చెప్పలేక పోవడంతో ఆయన అనుమానం బలపడింది. ఇలా వ్రాసినందుకు సారీ నన్ను మన్నించండి. జరిగింది వ్రాస్తున్నాను. అయితే నేను మా నాన్నతో ఒకేమాట అన్నాను.


'మా మామయ్య గుణాలను బట్టి మా అమ్మ గుణగుణాలను అనుమానింప వచ్చునా అని. మా వంశం గూడ కళంకితమేనా అన్నాను. దాంతో ఆయన సమాధాన పడ్డాడు. కాని ఇంతలో విధి నాటకమాడింది. ఆ రోజు రాత్రే మా నాన్న ఒక హత్యానేరంలో ఇరుక్కోబోయాడు. ఆయనకు వ్యాపారంలో పార్ట్నర్ అయిన శివరాం హత్య చేయబడ్డాడు. ఆ శివరాం హత్యకు ముందు రోజు మా ఇంటికి వచ్చి మా నాన్నతో ఏదో వ్యాపార సంబంధమైన గొడవ పెట్టుకున్నాడు. మా నాన్న మనసు మంచిదేగాని కోపం వస్తే ఏమి మాట్లాడుతాడో ఆయనకే తెలియదు.

అప్పటికే శివరాం తనకెంతో మోసం చేసినందున మా నాన్న కోపంగా మాట్లాడుతూ 'రే శివరాం! నీ అంతం చూస్తాను' అని అరిచాడు. ప్రతి సన్నివేశం నుండి లాభం పొందే దురాలోచనలో ఉండే మా మామయ్య ఎందుకో ఆ సంభాషణ టేపులో రికార్డు చేసి ఉన్నాడు. నిజానికి శివరాంను ఎవరు చంపారో? కాని ఒక హత్య జరుగగానే మొదట హతుడి విరోధులు ఎవరు అని కూపీ తీస్తారుగా. మా నాన్నకు శివరాంకు మొదటి నుండి శతృత్వం ఉందని హత్యకు ముందు రోజు మా నాన్న శివరాంను అంతం చూస్తానని బెదిరించిన సాక్ష్యం తన టేపు రికార్డులో భద్రంగా ఉందనీ ఆ శివరాం ముందు రోజు మా ఇంటిలో మరచిపోయిన చెప్పులు మా ఇంటికి శివరాం వచ్చి వెళ్లినందుకు సాక్ష్యమనీ మా నాన్నను కంగారు పెట్టాడు.

వీటన్నింటికీ మించి మరో దురదృష్టం జరిగింది. హత్య జరిగిన రాత్రే మా నాన్న శివరాంతో రాజీపడేందుకు కొన్ని అకౌంట్ పుస్తకాలు తన డైరీతో శివరాం ఇంటికి వెళ్లాడు. అప్పటికే శివరాం హత్య చేయబడి ఉన్నాడు. మా నాన్న అది చూచి కంగారు పడి ఆ స్థలం నుండి త్వరగా వచ్చేయాలనే హడావిడిలో తనడైరీ శివరాం ఇంటి మెట్ల మీద పడేసుకొని వచ్చాడట. కారు కీ కూడ ఎక్కడో పడిపోయింది. ఆ రోజు డ్రైవరు రాక పోవడంతో తనే కారు డ్రైవ్ చేసుకొని పోవడం ఒక దురదృష్టం. ఆయన అక్కడి నుండి ఆటోలో ఇంటికి చేరుకొని ఆత్మీయులే కదా అని మా మామయ్య పద్మరాజుకూ, శశాంకకూ శివరాం హత్య చేయబడి ఉన్నట్లూ తమ డైరీ కారు కీ అక్కడే కంగారులో వదలి వచ్చినట్లూ చెప్పాడు. పద్మరాజు క్రిమినల్ మైండ్ చురుకుగా పనిచేసింది. ఆ కారుడైరీ ఆధారంతో పోలీసులు ఖచ్చితంగా మా నాన్నను అరెస్ట్ చేస్తారని భయపెట్టాడు. ఆ కారు డూప్లికేట్ కీస్ శశాంక వద్ద ఉన్నాయని శశాంకను పంపించి డైరీ కారు తెప్పిస్తాననీ అయితే ఆ రిస్కు తీసికొన్నందుకు ఫణంగా శశాంకను అల్లుడిగా చేసికోవాలని ఆంక్ష పెట్టాడు. ఒప్పుకోకపోతే తన వద్ద ఉన్న టేపు కూడా పోలీసుల వద్దకు చేరుతుందని అన్నాడు. మా నాన్న పరువుకూ వంశ గౌరవానికీ భయపడే మనిషి కదా, ఆత్మ హత్య చేసుకున్నా తనే హత్య చేసినట్లు లోకం భావిస్తుందనీ తద్వారా మా వంశానికి మచ్చ వస్తుందనీ పైగా అలా నా భవిష్యత్తు దెబ్బ తింటుందనీ మధనపడ్డాడు. ఆ స్థితిలో మా నాన్న వేదన చూడలేక మన ప్రేమను నా మనసును చివరకు నైతిక విలువలను కూడా చంపుకొని మా నాన్నను రక్షించేందుకు శశాంకను చేసుకొనేందుకు జీవచ్ఛవంలా ఒప్పుకొన్నాను. మా నాన్న దగ్గర వాళ్లు మాట తీసుకొన్నారు. నిమిషాలలో శశాంక మా నాన్నకు డైరీ, కారు, కారు కీస్ ఎవర్నో పంపి సాధించి తెచ్చాడు. ఈ సాక్ష్యాలన్నీ శుభలేఖలు ప్రింటయిన తర్వాత గానీ మా నాన్న చేతికి వాళ్లు ఇవ్వలేదు.

శుభలేఖలు పంచిన తర్వాత మా నాన్న ఇక కాదనే ప్రశ్నలేదు. మా నాన్న ఇప్పటికీ మామూలు మనిషి కాలేదు. ఈ పరిస్థితుల్లో నేను బలిపశువునైనాను సుజిత్. నిజానికి నీవు నన్ను క్షమించకూడదు. నన్ను ద్వేషిస్తేనే నాకు శిక్ష విధించినట్లు తృప్తి పడతాను. సుజిత్! నా కోసం నీ జీవితాన్ని భవిష్యత్తును వ్యర్థం చేసుకోవద్దు. బాగా చదువుకొని నా కన్నా అందగత్తెను పెండ్లి చేసుకో.

**(55వ పేజీ చూడండి)**



# చంద్రుడు లేని వెన్నెల

(51వ పేజీ తరువాయి)

నీ పెళ్లిలో ఉండలేకపోయినా, కనీసం [illegible] నీ సన్నిధిలో మరణించే అదృష్టం ప్రసాదించమని ఆ దేవుణ్ని వేడుకుంటామ... ఉంటాను... ఇట్లు ఎప్పటికీ నీది కాలేని వర్షిణి!

సుజిత్ కళ్లు జలపాతాలయ్యాయి.

* * *

గాయాల్ని మాన్పే సహజ వైద్యుడు కాలం కన్నా వేరెవరు? సుజిత్ నిదానంగా బాధల నుండి తేరుకొని చదువుపై దృష్టి కేంద్రీకరించాడు. బహుశా వర్షిణి కోరిక తీర్చేందుకు కావచ్చు. చివరకు ఒక ప్రయివేట్ కంపెనీలో మంచి ఉద్యోగం సంపాదించాడు. సుజిత్‌కు చిన్నప్పటి నుండి ఊరి కరణం మాధవరావుకు సుజిత్ విషయాలన్నీ తెలిసినా తన కూతురు సుధీరను పెళ్లి చేసుకొని పేదరికంతో పెళ్లికి నోచుకోని ఆమెను తనకు చేయమని ఎంతో ప్రాధేయపడ్డాడు. ఆయన కోర్కె తీరిస్తే ఆయన పట్ల విశ్వాసం చూపించినట్లవుతుందని ఊరి పెద్దలు కూడా సలహా యిచ్చినా సుజిత్ మాత్రం ఆ విషయంలో ఇంకా రాజీకి రాలేక పోయాడు.

* * *

ఒక రోజు సుజిత్ ఇంటి ముందు ఒక ఖరీదైన కారు నిలిచింది. ఆ శబ్దం విని గుమ్మం వైపు చూచాడు. గుమ్మం వద్ద నిలిచిన వ్యక్తి భరద్వాజ్. 'నమస్తే రండి' అంటూ సుజిత్ ఆహ్వానించాడు. భరద్వాజ్ తనను పట్టుకొని భోరున ఏడుస్తుంటే సుజిత్ కంగారుగా 'ఏమిటండీ ఇదీ ఏ మయిందీ' అన్నాడు.

'సుజిత్! నీకు చేసిన అన్యాయానికి ప్రతిగా దేవుడు మాకు ఘోరమైన శిక్షలే వేశాడు. ఏమిటో తెలుసా. వర్షిణీ, శశాంక, నేను, పద్మరాజు పెళ్లి అయిన తర్వాత తిరుపతికి పోయి కారులో తిరిగి వస్తుంటే దారుణమైన యాక్సిడెంట్ జరిగింది. నా వర్షిణి పసుపు కుంకుమలు బలి తీసికొంది. శశాంక, వాళ్ల నాన్న ఇద్దరూ మరణించారు. వర్షిణి తలకు బలంగా దెబ్బ తగిలి దాదాపు ఏడాది కోమాలోకి వెళ్లిపోయింది. అదేదో నాకు కావచ్చు గదా. నాకేమీ కాలేదు.....' అని భరద్వాజ్ రోదిస్తుంటే సుజిత్‌కు కూడ దుఃఖంతో గొంతు మూసుకొని పోయింది.

చివరకు అతి కష్టం మీద 'ఇప్పుడు వర్షిణి ఎలా ఉంది. ఎక్కడ ఉంది?' అని అడిగాడు.

'ఆమెకు ఇటీవల స్పృహ వచ్చి కళ్లు తెరిచింది. దీనికి తోడు మరో విచిత్రం చెప్పనా! వర్షిణి యాక్సిడెంట్ అయ్యే సమయానికే గర్భవతి అనీ కోమాలో బిడ్డ ఎదిగి రక్షింపబడాలంటే భారీ ఎత్తున నూతన వైద్య ప్రక్రియలతో పాటుపడాలని, ఎంతో డబ్బు ఖర్చవుతుందని, కాని ఫలితం గ్యారంటీ లేదనీ డాక్టర్లు అన్నారు. నేను ఎంతయినా ఖర్చు చేస్తాను అలాగే కానివ్వండి అన్నాను.

మద్రాస్ వైద్య నిపుణుల ప్రతిభతో వర్షిణి కోమాలోనే తల్లి అయింది. మగబిడ్డను ప్రసవించింది' భరద్వాజ్ హీనస్వరంతో అన్నాడు.

సుజిత్ ఆశ్చర్యంగా 'మీకు ఈ విషయం ఎంతో ఊరట కలిగించి ఉండాలే. అవునా!' అన్నాడు.

భరద్వాజ్ తలదించుకొని 'తాతయ్య ఐనందుకు మామూలుగా ఎవరైనా ఎంతో సంతోషిస్తారు. కాని నా పరిస్థితి అదికాదు' అన్నాడు.

సుజిత్ ప్రశ్నార్థకంగా చూసేసరికి మళ్లీ తనే చెప్పాడు.

'నిజం లోకానికి తెలియక నింద నుండి తప్పించుకున్నా అసలు నిజం నాకు బాగా తెలుసు. వర్షిణికి శశాంకకు శోభనమే జరగలేదు. ఎందుకంటే వర్షిణి ద్వేషంతో శశాంకను దరిదాపులకే రానీయలేదు. మేమెంత చెప్పినా కనీసం అతనితో ఒంటరిగా మాట్లాడటానికి కూడా ఇష్టపడలేదు. ఎక్కడికీ వెళ్లలేదు. సుజిత్! నిజం చెప్పు ఆ బాబు మీ ప్రేమ ఫలమే గదూ!' భరద్వాజ్ ఎంతో ఆత్రుతగా సుజిత్ వైపు చూశాడు.

సుజిత్ ఆశ్చర్యంలో మునిగిపోయాడు. వర్షిణికీ తనకూ ఓ బిడ్డా? పెళ్లి చేసుకొనే అదృష్టం కలగలేదని తను బాధపడుతుంటే తండ్రి అయ్యే అవకాశం కలగడమా? విధి ఎంత పనయినా చేయించగలదంటే ఇంతేనేమో!

ఇంతలో భరద్వాజ్ 'సుజిత్ నిజం చెప్పు. నీవు ఈ విషయం ఒప్పుకోకపోతే నాగుండె బద్దలవుతుంది. ఒకప్పుడు నేను నిన్ను నీ వంశ చరిత్ర అడిగి అనుమానించాను. దాని ఫలితం ఇంత వెంటనే అనుభవిస్తానని కలలో గూడా ఊహించలేదు. నేను లోక నింద తప్పించుకోవచ్చు. కాని నాకు ఆత్మ తృప్తి కావాలి. ఒకప్పుడు నిన్ను కాలదన్నిన నేనే నీ కాళ్లు పట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాను' అంటూ చేతులు జోడించాడు.

సుజిత్ వారించి 'ఏమిటండీ ఇదీ! మీరు పెద్దవారు. నిజం ఒప్పుకొనే ధైర్యం నాకుంది. ఆ బాబు మా బాబే. అవునూ.... ఈ విషయం వర్షిణికి చెప్పలేదా?' అన్నాడు.

భరద్వాజ్ 'చాలా మంచివాడివి సుజిత్! నా ఆవేదన తీర్చావు. ఇంత మంచి వాడవు కాబట్టే నా బిడ్డ నిన్ను చేసుకోవాలని అంత పట్టు పట్టింది. వర్షిణికి తల్లి అయిన విషయం, అసలు భర్త గతించిన విషయం కూడ డాక్టర్లు కొంత కాలం చెప్ప కూడదన్నారు.

ఆమె గర్భవతి అని తెలియగానే మద్రాసుకు తీసికొని వెళ్లి మంచి హాస్పిటలులో చేర్పించాను. డాక్టర్లు ఎంతో పాటుపడి చివరకు ఆపరేషన్ ద్వారా బిడ్డను తీసి బ్రతికించారు. స్పృహ వచ్చిన తర్వాత కూడా ఆమెకు భర్త విషయం చెప్పలేదు.

ఆయన రీసెర్చి కోసం ఫారిన్ వెళ్లాడు అని చెప్పాము. బిడ్డ విషయం అసలు చెప్పలేదు. ఎందుకంటే వర్షిణి మానసిక సంఘర్షణకు గురైతే ఆమె ఆరోగ్యం దిగజారుతుందన్నారు. అందుకే బాబును మద్రాసులో అనాధ శరణాలయంలో చేర్చాను. ఇదిగో అడ్రస్. నేనైతే అక్కడ చేర్పించాను కానీ తుది నిర్ణయం నీదే. కావాలంటే తెచ్చుకో నీ యిష్టం.' అన్నాడు.

'నేను మాత్రం సమాజానికి ఏమని చెప్పగలను. కొంతకాలం అక్కడే ఉండనీయండి. తర్వాత చూద్దాం' అన్నాడు సుజిత్ సాలోచనగా.

భరద్వాజ్ సుజిత్‌ను ఎంతో మెచ్చుకొని ఒకసారి ఇంటికి వచ్చి వర్షిణిని చూచి పొమ్మని చెప్పి వెళ్లిపోయాడు.

సుజిత్‌కు వర్షిణిని చూడాలని ఎంతగానో అనిపించినా ఎన్నో నిజాలు దాచి ఆమెతో ఏం మాట్లాడగలను అనుకొని ఆ ప్రయత్నం మానుకున్నాడు. బాబును మాత్రం ఒకసారి చూచి వచ్చాడు.

**(ముగింపు వైవారం)**




## షమితా స్పెషల్

*ప్రేమ గుడ్డిది అంటారు. అందుకేనేమో ఈ మధ్య షమితా తన ప్రియుడ్ని సెట్‌లో షూటింగ్ మధ్యలోనే లాక్కుపోయిందట. ఇదేమిటీ చోద్యం అని అందరూ ముక్కుమీద వేలేసుకుంటే నా "ప్రియుడు నా ఇష్టం" అందట. ఎంత ప్రేమించుకుంటే మాత్రం మరీ ఇంత బరి తెగించాలా? .(అదే మగవాడు లాక్కెళితే వూరుకుంటారా?)*

# చంద్రుడు లేని వెన్నెల

## -తంగిరాల నరసింహ కుమార్

**(గత సంచిక తరువాయి)**



ఒక నెల గడిచింది. భరద్వాజ్ నుండి ఉత్తరం వచ్చింది. సుజిత్ ఆత్రంగా చదివాడు. 'డియర్ సుజిత్. నిన్ను కలిసి వెళ్లిన తర్వాత మళ్ళీ రాలేక పోయాను. నీకు చెప్పాల్సినవి ఎన్నో ఉన్నాయి. ఫోన్‌లో చెప్పడం ఇష్టం లేక చెప్పలేదు. మా జీవితంలో ఇన్ని మలుపులు ఉంటాయని ఏ జ్యోతిష్యుడూ చెప్పలేదు. ఎంతదాచినా శశాంక మరణం విషయం ఒక తెలివి తక్కువ బంధువు ద్వారా వర్షిణికి తెలిసిపోయింది. తన బ్రతుకు ఇలా వ్యర్థమైనందుకు ఆమె కుళ్లి కుళ్లి ఏడ్చింది. నేను పరువు ప్రతిష్ట అనే కత్తులతో తన కుత్తుక కోశానని అన్నది. నేనేం సమాధానం ఇవ్వగలను. నేను దోషిని కాకపోయినా పరిస్థితులు. సాక్ష్యాలు నన్ను దోషి స్థానంలో నిలబెడతాయని ఆనాడు భయపడి ఈనాడు కూతురు ముందు పెద్ద దోషినైనాను.

అంతకు ముందొకసారి ఆమె నీ గురించి అడిగితే నీవు పాత విషయాలన్నీ మరచిపోయి చదువుకొని ఉద్యోగివై హాయిగా ఉన్నావని అతని జీవితం డిస్టర్బ్ చేయవద్దనీ చెప్పాను. ఇప్పుడు భర్త మరణం గురించి తెలిశాక 'ఇక నా జీవితం ఎందుకు? నేను ఎవరి కోసం బ్రతకాలి?' అంటూ ఆత్మ హత్యకు పాల్పడింది. ఆమెను ఎలాగో వారించాను గాని ఊరడించలేకపోయాను. ఆమె మళ్ళీ అలాంటి ఘాతుకానికి ఒడిగడుతుందేమో నని అనుమానించాను. ఆమెకు జీవితంపై ఆశ చిగురించడానికి ఆమెకు బాబు కలిగినట్లు మద్రాసులో ఉన్నట్లు చెప్పాను. ఆమె నమ్మలేదు. తీసుకెళ్లి బాబును చూపించాను. అప్పటి నుండి ఆమెలో కొత్త జీవం కనిపిస్తోంది. అయితే తను ఒంటరిగా ఉన్నప్పుడు నీ ఫోటో ముందు ఏడవడం ఎన్నోసార్లు గమనించాను.

సుజిత్! నీవు నన్ను స్వార్థపరుడివి అనుకోకుంటే నిన్నొక కోరిక కోరుతాను. దయచేసి వర్షిణిని భార్యగా స్వీకరిస్తావా? విధి ఆడే నాటకానికి తెరవేస్తావా? ఆలోచించు సంప్రదాయ రీత్యా శశాంక ఆమె భర్త కావచ్చు. కాని నైతిక పరంగా నీవే కదా! రెండవ వివాహం చేసుకొని ఏ సిటీలోనో హాయిగా జీవితం గడపండి. ఒకసారి అహంకారంతో కాదన్న నిన్నే మమకారంతో చేతులు జోడించి వేడుకొంటున్నాను. నా ప్రార్థన మన్నించు. మొహం చెల్లక నీవేమంటావోనని ఉత్తరం వ్రాస్తున్నాను. నీ మనసు తెలిస్తే నేనే వచ్చి మళ్లీ అడుగుతాను. వర్షిణితో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకో. నీ రాక కోసం మా ఇంటి తలుపులు ఎప్పటికీ ఎదురు చూస్తుంటాయి....' -భరద్వాజ్!

ఈ ఉత్తరం సుజిత్ మనసును కుదిపేసింది. పెళ్లయిన తర్వాత వర్షిణిని కష్టం మీద మరచిపోయినా ఆమెకు తనకు కలిగిన బిడ్డ ఉన్నాడని తెలిసినప్పటి నుండి అందులోను ఆమె భర్త లేడని తెలిసినప్పటి నుండి మనసులో ఎక్కడో నిద్రించిన ఆశలు మేల్కొన్నాయి. అణచి పెట్టిన మమకారం పెల్లుబికింది. ఇప్పుడు వర్షిణికి ఇంకా తన మీద మమకారం ఉందనీ ఆమెను పెళ్లి చేసుకోమని ఆమె తండ్రి అభ్యర్థించడంతో మనసు అదుపు తప్పుతోంది. వర్షిణి జీవితాన్ని చిగురింప జేయడం తన కర్తవ్యం కాదా. ఇవన్నీ జరగడం బహుశా జీవిత నావ వదిలేసిన తీరాన్ని మళ్లీ చేరుకోవాలనేది విధి నిర్ణయమా! ఈసారి లోకాన్ని లెక్క చేయకుండా ప్రేమకు న్యాయం చేయాలి అని బలమైన నిర్ణయం తీసికొని సాగరం ఒడిలోకి చేరేందుకు ఏ అడ్డాలు లేక పరిగెత్తే వాన చినుకు పరుగులు తీశాడు.

సుజిత్ వెళ్లే సమయానికి ఇంట్లో వర్షిణి తప్ప

## పాయసం పద్యాలు

### ఫ్యామిలీ బండి!

రెండెద్దుల బండి సంసారం
దంపతులకది సమభారం
కాడి తప్పితే కూలుతుంది బండి
పచ్చని సంసారం భగ్గున మండి!

### అర్ధనారీశ్వరం!

మొగుడూ, పెళ్ళాలు
కావాలి పాలూ, నీళ్ళు
సగం, సగంలా కలవాలి
నూటికి నూరు పాళ్ళూ!

### జవరాలు!

కంటి కొసల బాణాలతో
గుండె గాయం చేస్తది
మనసు మంచ మెక్కి
పండు వెన్నెల కాయిస్తది!

### 'పొద్దె'ఱుక!

పగలైనా వెన్నెలే
వయసు జంటకు
చలిరాత్రులైతే నేం
రాజుకొనేందుకు జంటకు!

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

ఎవరూ లేరు. సుజిత్‌ను చూడగానే వర్షిణి ఆనందంతో ఏడ్చేసింది. వర్షిణి కష్టాలన్నీ గుర్తుకు వచ్చి సుజిత్‌కు కూడా కళ్లు చెమర్చాయి. కాని ఆమెకు కనిపించనీయలేదు.

'ఏం సుజిత్ ఎలా ఉన్నావు నీవు ఎం.బి.ఏ చేశావని ఏదో కంపెనీలో మేనేజరుగా ఉన్నావని తెలిసి చాలా సంతోషించాను. నా వల్ల నీ భవిష్యత్ ఎక్కడ చెడిపోతుందో అని కంగారుపడ్డాను. నీవు జీవితంలో స్థిరపడినందుకు ఎంతో తృప్తిగా ఉంది' అంది వర్షిణి.

'నా సంగతి వదిలెయ్ వర్షిణీ! భగవంతుడు నీకు ఇంత అన్యాయం చేస్తాడనుకోలేదు. కష్టాలంటేనే తెలియకుండా పెరిగిన నీకు ఇన్ని విధాల బాధలు కలిగించడానికి ఆ దేవుడికి ఎలా మనసొప్పింది?' ఆపుకుందామన్నా ఆగని కన్నీళ్లతో అన్నాడు సుజిత్.

వర్షిణి కూడ ఒక్కసారిగా భోరుమన్ని ఏడ్చేసింది. సుజిత్ ఆమెను పట్టుకొని ఓదార్పుగా 'వర్షిణీ ప్లీజ్ కంట్రోల్' అన్నాడు.

వర్షిణి ఇంకా ఎక్కువగా ఏడ్చేసింది. సుజిత్ ఆమె కన్నీళ్లు తుడిచి గడ్డం పైకెత్తుతూ 'వర్షిణీ! ఇక మన కష్టాలన్నీ తీరిపోవాలి. ఇక ఏ దేవుడూ మనల్ని వేరు చేయలేడు. నేను నిన్ను పెళ్లి చేసుకొని ఆ దేవుడు చేయలేని న్యాయాన్ని చేస్తాను' అన్నాడు ఆవేశంగా. వర్షిణి వెంటనే సున్నితంగా సుజితను వెనక్కి నెట్టి దూరం జరిగి అంది. నేను అంత భాగ్యానికి నోచుకోలేదు' అని ఏదో చెప్పబోతుండగా 'సుజిత్' అదేమీ లేదు. నేను నిన్ను పెళ్లాడుతాను. మీ నాన్న కూడ నాకు అదే సలహా ఇచ్చాడు. మన బాబుకోసం అదే నిర్ణయం మంచిదనుకుంటున్నాను! అన్నాడు ఎంతో ఉత్సాహంగా ఆమె మౌనం వహించింది.


సుజిత్ ఆశ్చర్యపోయాడు. ఆమె మెల్లగా అంది 'సుజిత్! ఆ బాబు మన బాబేనన్న తర్వాత నాకు కూడా అలాగే అనిపించింది. నీవు తప్పక ఒప్పుకుంటావనీ లేదా బ్రతిమలాడైనా ఒప్పిద్దామనీ అనుకున్నాను. వాస్తవానికి నైతికంగా నేను నీ భార్యతో సమానమే కదా. కనుక సంఘాన్ని సంప్రదాయాన్ని కూడ లెక్క చేయనక్కరలేదనుకున్నాను. కాని ఒక మూఢ నమ్మకం నా మనసుకు కళ్లెం వేస్తున్నది..... దానిని నేను జయించలేను కూడా....'

సుజిత్ ఎంతో ఆశ్చర్యపోయాడు. 'వర్షిణీ! చదువుకున్న దానివి మూఢ నమ్మకాలకు భయపడతావా. ఇంతకూ ఏమిటది' అన్నాడు ఆందోళనగా.

'సుజిత్! మన సమాజంలో ఎంత గొప్ప స్త్రీనైనా భర్తను కోల్పోతే దురదృష్టవంతురాలి క్రింద జమకడతారు. అందుకే ఒకవేళ భర్త మంచి వాడు కాకపోయినా స్త్రీ మాత్రం భర్త జీవించి ఉండాలనే కోరుకుంటుంది. నేను కూడా నా జీవితంలో అలాంటి సంఘటన జరిగినందుకు ఎంతో బాధపడ్డాను. నా జాతకం మీద నాకు అనుమానం వేసి అందుకే ఇటీవల మళ్లీ చూపించాను. నాకు జీవితంలో భర్తతో కలిసి కాపురం చేసే యోగం లేదని ఖండితంగా చెప్పారు. మనం మళ్లీ పెళ్లి చేసుకున్నా నేను భర్తతో కలిసి కాపురం చేయలేనని అంటే అర్థం ఏమిటి? మామూలు భార్యా భర్తల లాగా పోట్లాడుకొని మనం విడిపోయే రకం కాదు గదా! వద్దు సుజిత్. నా లాంటి దురదృష్ట వంతురాలితో ముడిపెట్టుకున్నందువల్ల నీకేమన్నా కావడం నేను భరించలేను. నీవు ఈ విషయాన్ని నవ్వు లాటగా భావించవచ్చు. కాని ఒకసారి దెబ్బ తగిలితే సహజంగా పిరికితనం వస్తుంది.

'నా గురించి నీవు ఎలాంటి రిస్కూ తీసుకోవడం నాకు ససేమిరా ఇష్టం లేదు. నీ వెక్కడున్నా బాగుంటే చాలు. మన ప్రేమ కానుకగా మిగిలిన బాబులో నిన్ను చూచుకొని తృప్తి పడతాను. నీవు లేని బాబును చంద్రుడు లేని వెన్నెలగా భావిస్తాను. నీవు వేరే పెళ్లి చేసుకొని హాయిగా ఉండు. నన్ను అర్థం చేసుకో' అని ఆవేదనతో అంది వర్షిణీ కన్నీళ్లతో.

సుజిత్‌కు చిరాకు వేసింది. 'వర్షిణీ! నీవు చెప్పిన కారణం చాల విచిత్రంగా ఉంది. ప్రేమికులెవ్వరూ ఇలాంటి కారణాలు లెక్క చేయరు. జ్యోతిష్యాలు జరిగేందుకు ఎంత అవకాశం ఉందో, జరగకుండా ఉండేందుకు అంతే అవకాశం ఉంది. ఎందుకంటే మన జ్యోతిష్కుల ఊహలకందని మైనర్ గ్రహచలనాలు కూడా ఉండవచ్చు. మనం పుట్టిన సమయం సెకనులతో సహా ఖచ్చితంగా నోట్ చేయక పోయి ఉండవచ్చు. అందుకనే, గొప్ప నాయకుల మరణాలు ఓటములు వాళ్ల ఆస్థాన జ్యోతిష్కులు చెప్పలేకపోయారు. కాబట్టి అలాంటివి ఏమీ మనసులో పెట్టుకోవద్దు. వచ్చిన అవకాశం అనవసరంగా పాడు చేసుకోవడం విజ్ఞత కాదు



అన్నాడు.

'లేదు సుజిత్ ఈ విషయమై నేను బాగా ఆలోచించే చెప్పాను. ఎంత ధైర్యం చెద్దామన్నా నా మనసెందుకో కీడునే శంకిస్తోంది. అది జీవితంలో నేను ఓడిపోయినందువల్ల కలిగిన న్యూనతా భావం వలన కావచ్చు. మళ్లీ జీవితంలో ఎలాంటి ఓటమి ఎదుర్కోలేను. ముఖ్యంగా నా వల్ల నీకు ఎలాంటి ప్రమాదం ఏర్పడినా నేను ఓర్చుకోలేను.' వర్షిణి పెద్దగా ఏడ్చింది.

సుజిత్ చాలా అసహనపడ్డాడు. 'నో.... నీవింత మూర్ఖురాలివని అనుకోలేదు. అసలింతెందుకు సూటిగా చెప్పు. నేనంటే నిజంగా ఇప్పటికైనా ప్రేమ ఉందా? ఉంటే మారు మాట్లాడకుండా అంగీకరించు. లేకుంటే ధైర్యంగా చెప్పు. మీ నాన్నలాగా నేను కూడా వంశ గౌరవం గురించే భయపడుతున్నానని ఆ బాబును ఎలాగూ నీ భర్త సంతానంగా లోకం గుర్తించింది. ఇప్పుడు నన్ను మ్యారేజి చేసుకొంటే లోకం ఎన్నో విధాల నిందిస్తుంది. ఇప్పుడు నన్ను నా మానాన వదిలేస్తే ఆస్తికి ఆస్తి వంశాంకురానికి వంశాంకురం ఏ నిందలూ లేకుండా స్వచ్ఛంగా జీవితం గడపవచ్చు. అదే కదా నీ ఉద్దేశ్యం?' కోపంతో సుజిత్ కంఠం వణికింది.

ఈ విధంగా ఎప్పుడూ అతని కోపాన్ని చవిచూడని వర్షిణి భయపడిపోయింది. ఏడుస్తూ 'అయ్యో నీకెలా చెప్పేది. నీ మీద ప్రేమ ఉందని నేను ఋజువు చేసుకోవాలా? సరే నేను చెప్పగలిగిందల్లా ఒక్కటే. నేను నీతోనే నీ యింట్లో ఉంటాను. ప్రేమికుల్లాగే ఉంటాం. భార్యా భర్తల్లాగే కాపురం చేద్దాం. కాని పెళ్లి మాత్రం చేసుకోము. ఎన్ని నిందలకైనా భరించి నేను సిద్ధపడతాను. ఏమంటే అప్పుడు నేను భయపడే ఆపద నీకు రాదు. దానికి నీవు సిద్ధమేనా?' అంటూ సూటిగా రెట్టించి అడిగింది. సుజిత్ అనుకోని ప్రశ్నకు దిగ్భ్రాంతి చెందాడు.

'ఛీ నీవు ప్రపంచంలోకెల్ల మూర్ఖురాలివని ఇప్పుడే అర్థమయింది. ఎందుకో నీకు ఇప్పుడు నన్ను చేసుకోవడం ఇష్టం లేదు. మాటల్లో నెగ్గేందుకు పకడ్బందీగా డైలాగులు తయారు చేసుకున్నావు. ఒకసారి మీ నాన్న అవమానించాడు. ఇప్పుడు నీవే అవమానిస్తున్నావ్. నిజంగా నా అహం చాలా దెబ్బ తినేటట్లు చేశావు. నీవన్నట్లే మరో పెళ్లి చేసుకొని నీ జ్ఞాపకాలకు స్వస్తి చెపుతాను.... గుడ్ బై!' అని విసురుగా వచ్చేశాడు సుజిత్.

ఇంటికి వచ్చేసరికి మాధవయ్యగారు తనకోసం ఎదురు చూస్తూ ఉండటం, మళ్లీ తన కూతురుని పెళ్లి చేసుకోమని అడగటం, సుధీర్ కూడా ఎంతో



## చూపిస్తా నా తడాఖా!

*"ఈ మధ్య కరీనా ఎందుకో కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. నేను హీరో అయితే తను చేయదట. అసలు హీరోయిన్ తనేం సాధించిందని? ఒళ్ళు చూపించడమే 'నటన'కి అందం అయితే అంతకంటే బాగా చాలామంది డాన్సర్లు ఒళ్ళు చూపిస్తారు. ఇక్కడ శాశ్వతంగా నిలబడగలిగేది నటన ఒక్కటే! చూపిస్తా నా తడాఖా" అంటున్నాడు అర్జున్‌రాంపాల్.*

ఇష్టపడి పెళ్లికి ఒప్పుకోవడం, అన్నీ శరవేగంగా జరిగిపోయాయి. ఈ స్మృతులన్నిటికీ పెళ్లి పీటల మీదే గుడ్‌బై చెప్పదలచుకున్నాడు సుజిత్.

* * *

ముద్దుల కొడుకు అజిత్ ఇంకా ఇంటికి రాకపోవడం వర్షిణికి ఎంతో ఆందోళన కలిగిస్తోంది. ప్రతి రోజు స్కూలు నుండి కరెక్టుగా టయానికి వచ్చేసేవాడు. ఫోన్ చేస్తే స్కూల్లో ఎవరూ లేరు అందరూ వెళ్లిపోయారని చెప్పారు. ఏం చేద్దామని కంగారుపడుతుండగా ఫోన్ మ్రోగింది. వర్షిణి పరుగెడుతూ వెళ్లి రిసీవర్ అందుకొంది. 'ఏమండీ అజిత్ మమ్మీగారున్నారా?' ఒకామె అడిగింది.

'అవునండీ! నేనే మాట్లాడుతున్నాను. అజిత్ ఇంకా రాలేదు ఏమయింది? ఇంతకూ మీరెవరు? అంది వర్షిణి కంగారుగా.

'ఏమీ కంగారు పడకండి! మీ అజిత్ మా పాప ఆశ్రిత స్కూల్ మేట్స్. పైగా క్లోజ్ ఫ్రెండ్స్ కూడ. నేను ఆశ్రిత మమ్మీ సుధీరను. నేను ఆశ్రిత అజిత్ ఒక ఐస్ క్రీం బార్‌లో ఉన్నాము. పావుగంటలో అజిత్‌ను మీ ఇంటి వద్ద దిగబెడుతాను. మేమే బలవంతంగా అజిత్‌ను ఐస్‌క్రీం బార్‌కు తెచ్చాము. బాబును ఏమనకండి. కంగారు పడకండి సరేనా!' అంది అవతలి స్త్రీ.

'అజిత్‌కు ఐస్‌క్రీం ఎక్కువ తినిపించకండి వాడికి పడదు. త్వరగా వచ్చేయండి. మా ఇంటి అడ్రస్ డోర్ నం. 20 మూర్తి స్ట్రీట్ తిలక్ రోడ్' అని రిసీవర్ క్రెడిల్ చేసింది.

అన్నట్లే పావుగంటలో వర్షిణి ఇంటి ముందు ఆటో దిగింది. అందులోంచి సుధీర ఆశ్రిత అజిత్ దిగారు. సుధీర దిగగానే 'సారీ అండి! మీకు కొంత ఆందోళన కలిగించాను. ఈ రోజు పాప బర్త్‌డే. ఖచ్చితంగా ఈ రోజు అజిత్ నేను కలిసి ఐస్‌క్రీం తినాలని నిన్నటి నుండే మారాం మొదలు పెట్టింది. ఇంట్లో ఎప్పుడూ అజిత్ గురించే చెపుతుంటుంది. సరే వస్తామండీ థేంక్స్ టా.... టా.... అజిత్' అని మరల ఆటో ఎక్కబోతుంటే వర్షిణి 'అరరే! భలేవారే ఇంట్లోకి రాకుండానే వెళతారు... నో.. నో.... రండి రండి. మీ ఆశ్రిత కూడ మా ఇల్లు చూస్తుంది.

చాక్లెట్లు తీసుకుంటుంది బర్త్ డే కదా! అని గట్టిగా అభ్యర్థించింది. సుధీర నవ్వుతూ ఆశ్రితను తీసుకొని ఆమెను అనుసరించింది. వర్షిణి వారిని సోఫాలో కూర్చోబెట్టి అజిత్ చేత ఆశ్రితకు బోలెడు చాక్లెట్స్ ఇప్పించింది. ఫ్లాస్క్ తెచ్చి కాఫీ ఇవ్వబోయింది.

'వద్దండీ! ఇప్పుడే వీళ్లతో కలిసి ఐస్ క్రీం తిన్నాగదా. కాఫీ తాగితే ఆ టేస్టు మారిపోతుంది' అంది సుధీర.

పరవాలేదు లెండి. వేడిగా కాఫీ త్రాగితే గొంతుకు రిలీఫ్‌గా ఉంటుంది.' అంటూ కాఫీ కప్పు అందించింది వర్షిణి.

సుధీర మొహమాటపడి తీసుకుంది. 'మీ అజిత్ నాకే కాదు. మా వారికి కూడా తెలుసు.

[illegible] మేమిద్దరం [illegible] మా అజిత్ కలిసి [illegible] బాగా [illegible] చెప్పాడు. ఆయనకు కూడా అజిత్ అంటే చాలా ఇష్టం.

ఏం అజిత్! నీకు అంకుల్ బాగా తెలుసు కదూ' అంది సుధీర.

అజిత్ వెంటనే అందుకొని 'అవును మమ్మీ! అంకుల్ నిజంగా చాలా మంచివారు. అచ్చు సినిమా హీరోలా ఉంటారు' అన్నాడు.

సుధీర పెద్దగా నవ్వింది.

వర్షిణి నవ్వాపుకుంది. 'మా డాడీ ఫోటో చూపనా ఆంటీ!' అంటూ ఆశ్రిత బ్యాగులోంచి తన మమ్మీ డాడీ ఉండే ఫోటో తీసి వర్షిణికి ఇచ్చింది. ఆమె నిరుత్సాహంగా ఆ ఫోటో వైపు చూసింది. 'ఆశ్రిత డాడీ సుజిత్' నా! వర్షిణి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. నుదురుపై చెమటలు పట్టాయి. కంగారును ఎలాగో అణుచుకుని మీపాప మాటలు భలే ముద్దొస్తాయండీ' అంటూ ఆశ్రితపై ముద్దుల వర్షం కురిపించింది.

వర్షిణి ఆశ్రితపై చూపిన హఠాత్ ప్రేమకు సుధీర కొంచెం విస్తుపోయింది!

'అజిత్ డాడీ ఎక్కడుంటారండీ' సుధీర వేసిన ప్రశ్నకు వర్షిణి గతుక్కుమంది.

'మా వారు లేరు....' మెల్లగా అర్థ సత్యం చెప్పి తప్పించుకుంది వర్షిణి. 'సారీ ఆండీ! తెలియక అడిగి మిమ్మల్ని బాధ పెట్టాను.' అని ఎంతో నొచ్చుకుంది సుధీర.

'నో... నో... దానికేముందిలెండి.... అవునూ మీరెక్కడ ఉంటున్నారు? అప్పుడప్పుడూ వస్తూ ఉండండి నా మీద ఆ మాత్రం జాలి చూపించండి. నాకు ఇప్పటి దాక ఈ ఊర్లో ఆత్మీయులంటూ లేరు. అజిత్ వల్ల మీరీ రోజు పరిచయమై మీరు నాకు ఎంతో ఆత్మీయులనిపిస్తున్నారు. నిజంగా నాకెంతో సంతోషంగా ఉంది.' అంది వర్షిణి ఆనందంతో.

'మనం ఇంకా ముందు కలుసుకొని ఉంటే చాలా బాగుండేది. ఇప్పుడు మన స్నేహం పెరిగే అవకాశం లేదు. ఎందువల్లంటే మా వారికి మద్రాసుకు ట్రాన్స్‌ఫర్ అయింది. అక్కడ ఇల్లు తీసుకొని అడ్వాన్సు కూడా ఇచ్చి ఉన్నాం. టి. నగర్‌లో నరసింహన్ స్ట్రీట్ డోర్ నం. 14 వ్రాసుకోండి, ఈ రోజు రాత్రికే వెళ్లిపోతున్నాం. ఎప్పుడైనా మద్రాసు వస్తే అజిత్‌ను తీసికొని మా ఇంటికి రండి. అక్కడికి పోయిన తర్వాత మా ఫోన్ నంబరు చెపుతాను. మనం పిల్లలు ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కనీసం ఫోనన్నా చేసుకోకపోతే ఒకరికొకరం జ్ఞాపకాల్లో కూడా మిగలం' అంది సుధీర.

'అరె ఊరికి వెళుతున్నారా! ఇక కనిపించరన్న మాట. ఒక్క పరిచయంలోనే మీరెంతో దగ్గరి వారనిపించారు. కనీసం ఈ స్నేహం కూడా నాకు దక్కలేదు. నేనెప్పుడూ ఆత్మీయులకు జ్ఞాపకాలలో మాత్రమే మిగిలి పోతుంటాను. నా జీవితమే అంత! అన్నీ అందినట్లే అంది జారిపోతుంటాయి' అంటూ వర్షిణి భోరున ఏడ్చేసింది.

సుధీరకు చాలా జాలి వేసి వర్షిణి బేలతనానికి కొద్దిగా కళ్లు చెమర్చాయి. సుధీర వర్షిణి చేయి పట్టుకొని అనునయంగా 'అవునండీ మాకూ బాధగానే ఉంది. ముఖ్యంగా అజిత్ ఆశ్రిత బ్రదర్ సిస్టర్‌లాగ ఎంతో ఆత్మీయంగా ఉన్నారు. వారిని విడదీయాలంటే బాధగా ఉంది. పోనీ అజిత్‌ను మా ఇంటికే పంపండి. ఆశ్రితతో కలసి చదువుకుంటాడు' అంది.

వర్షిణి తీసికెళ్లండి అంతకన్నా భాగ్యమా! ఏరా అజిత్ ఆంటీ వాళ్లతో ఊరికెళ్లిపోయి అక్కడే ఆశ్రితతో చదువుకుంటావా' అని అడిగింది.

'వద్దులే మమ్మీ! పాపం నేను కూడా వెళ్లిపోతే నీవు అలోన్ అయిపోతావు' అన్నాడు అజిత్.

వర్షిణి, సుధీర అజిత్ చెరొక చెంపా ముద్దాడారు.

'వస్తానండీ! మేము ఫోన్ చేసి మా నెంబరు చెపుతాం ఎప్పుడైనా ఫోన్ చేస్తూ ఉండండి. మద్రాసే కదా మళ్లీ కలుస్తాంలెండి. వస్తా అజిత్ టా..... టా...' అంది సుధీర ప్రయాణమవుతూ.

అజిత్ ఆశ్రిత ఆటో దాకా చేతులు పట్టుకొని నడిచారు. టా..... టా..... టా... టా... శబ్దాల మధ్య ఆటో వెళ్లిపోయింది. వర్షిణి మళ్లీ ఒంటరిగా మిగిలి పోయింది. గతాలు నెమరు వేసుకుంటూ.

✧ ✧ ✧

కొన్ని నెలలు గడిచాయి.

'అమ్మా వర్షిణి ఆంటీ ఫోన్ చేసింది' అంది ఆశ్రిత. సుధీర ఫోన్ తీసుకుంది.

'సుధీరా బాగున్నావా? ఆశ్రిత బాగుందా. అజిత్ రోజూ అడుగుతున్నాడు. ఇదుగో మాట్లాడతాడట.' అని ఫోన్ అజిత్‌కిచ్చింది

అజిత్ ఆశ్రిత్ కొంత సేపు మాట్లాడుకున్నాక సుధీర ఫోన్ తీసికొని, 'వీళ్ల మాటలు పూర్తయే సరికి ఫోన్ బిల్ రెండు వేల రూపాయలవుతుంది' అన్నది. వర్షిణి నవ్వి, 'పోనీలెండి అన్నీ లెక్క చూసుకొంటే అవుతుందా? డబ్బు కన్నా విలువైన యన్నో జారిపోతున్నాయి' అంది.

'ఏమండీ! ఆరోగ్యం బాగా లేదా? చాలా బలహీనంగా మాట్లాడుతున్నారు' అంది సుధీర ఆందోళనగా...

'అవును సుధీరా! బహుశా ఇదే ఆఖరి ఫోన్ కావచ్చు కూడా.'

'వర్షిణి గారూ! ఎందుకలా మాట్లాడుతున్నారు వివరంగా చెప్పండి' అంది కంగారు పడుతూ సుధీర.

'చెప్తానమ్మా, మీ కన్నా ముఖ్యమైన వాళ్లు ఎవరున్నారు నాకు. నాలుగైదు నెలల క్రితం ఒక గాయ మైంది. డాక్టర్లు బ్లడ్ ఎక్కించారు. అప్పు డు రక్త మార్పిడిలో ఇన్ ఫెక్షన్ అయిందేమో నాకు ఎయిడ్స్ వ్యాధి సోకింది. మా నాన్న ఎంతమంది


| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

**కోటీశ్వరుడు**
**అయ్యేది ఎవరు?**
**(ప్రవేశరుసుములేదు)**



**ప్రత్యేక బహుమతులు :** మారుతి కారు 800 సి.సి., మోటార్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వి., ఫ్రిజ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషీన్,

**సంతృప్తి బహుమతులు :** కెమేరా, టూ - ఇన్ - ఒన్, ఫ్యాన్‌లు, బంగారు గొలుసు, చీరలు, రిస్ట్ వాచ్, ఎం.బి మరియు హెచ్.పి స్కీము కింద అందజేయబడతాయి. ఇచ్చిన నమూనా ప్రకారం తొమ్మిది గళ్ళతో కూడిన అమరికను తయారు చేసుకుని 5 నుండి 13 వరకూ అంకెలను ఉపయోగించి ఏవైపు నుంచి కూడినా 27 వచ్చేట్లు వేయండి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను పోస్ట్‌కార్డ్/ఇన్‌లాండ్ కవర్/కవరు ద్వారా పది రోజుల్లోగా మాకు అందేలా సాధారణ పోస్టు ద్వారా పంపగలరు. మొదటి 200 ఎంట్రీలకు 10 గ్రాముల గోల్డ్‌చైన్ బహూకరించబడును.

**Address : Soni Enterprises (V)**
**P.O. KASBA - 854 330**

# నేను ప్రేమించే వ్యక్తి....



ఇటీవల సంఘవిని ప్రియదత్త కలిసింది. క్లుప్తంగా ముచ్చటించడం జరిగింది.

"లగ్నపత్రిక" సినిమా టాక్ ఎలా ఉంది?

బాగుంది. ముఖ్యంగా నన్ను హీరోయిన్‌గా చాలా వైవిధ్యంగా ప్రెజెంట్ చేయడం జరిగింది.

ఎక్స్‌పోజింగ్ ఎక్కువైందట కదా...?

"మామూలుగా వుందిగా!"

రామాయణము చేస్తున్నవారే అయినా మీరు కష్టపడుతున్నా అయినా ఏ రోల్లో నటించకపోవడానికి గల కారణం?

"నాకు తెలీదు అదే విచిత్రం!"

మీకు మరపురాని సంఘటన?

"దేన్నీ అంత తొందరగా మరచిపోను."

పోనీ తీయని మధురస్మృతి?

"చిన్ననాటి నా బాల్యం."

మీరు ప్రేమించే వ్యక్తి?

"ప్రేక్షకుడు."

ఎందువలన?

"ఫుడ్డు పెట్టేది అతడే!"

ఇంత గ్లామరుండి ఫస్ట్‌రోల్ హీరోయిన్ కాలేకపోయినందుకు మీకు బాధగా లేదా?

"బాధ పడితే మాత్రం అవుతానా?"

మీరు చాలా మొండిఅట కదా?

"జగమొండిని"

2002లో మీకు ఆశాజనకంగా వుందా?

"2001 కేం తక్కువొచ్చింది. వున్నదాంతో తృప్తిపడ్డంలోనే నిజమైన ఆనందం వుంది!" అంది నిజమే! సంఘవి రేపటి మీద ఆశతోనే బతుకుతోంది. నటిగా సంఘవికి మంచి రోజులు రావాలని ఆశిద్దాం!



డాక్టర్లకు చూపించినా పెదవి విరిచేశారు. ఒకటి రెండు రోజులకు మించి నేను బ్రతకను. సుధీరా! నాకు చనిపోయే ముందు రెండు కోరిక లున్నాయి. అవి నీవు కరుణిస్తేనే తీరాలి. ఒకటి మీరు మీ భర్త ఆశ్రితలతో వచ్చి నా చివరి క్షణాలలో నా దగ్గర ఉండాలి. రెండవది మీరు దయతో అజిత్‌ను అనాధ బాలుడుగానైనా పెంచి చదివించాలి. నా వీలు నామా ప్రకారం మీరు మా ఆస్తికి ట్రస్టీగా ఉండి ఆస్తిని కాపాడి వాడికి ఇవ్వాలి. ఇంకా కొందరికి నేను బహుమతిగా ఇవ్వదలచుకొన్నవి విల్లులో వ్రాశాను. స్వీకరించాలి ఏం సుధీరా! ఈ దీనురాలిని కరుణిస్తావా....' అంది వర్షిణి గద్గద స్వరంతో.

సుధీర గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. సుధీర దృఢంగా చెప్పింది. 'మీరు నాకు సోదరి లాంటి వారు. అంతగా అడగాలా. ఈ రోజే నేను ఆశ్రిత, మావారు బయలుదేరి వస్తాం. మీ అజిత్‌ను మా కొడుకులాగే చూసుకుంటాం! అసలు దేవుడి దయవలన మీకు ఏమీ కాదులెండి. ధైర్యంగా ఉండండి.'

'సుధీరా! నీ మంచితనానికి శతకోటి వందనాలు. మీ రాక కోసం నా ఆఖరి శ్వాస బిగబట్టి ఉంటాను. ఒకవేళ మీరు వచ్చేలోగా చనిపోయినా నిశ్చింతగా వెళతాను. ఎందుకంటే అజిత్‌ను ప్రేమగా చూచుకుంటాను అన్నారుగదా. మీ ఋణం తీర్చుకోలేను. మళ్లీ జన్మంటూ ఉంటే నా ఇష్ట ప్రకారం జరిగితే మీ ఇంట్లో పని పిల్లగా పుట్టి మీ అందరికీ సేవలు చేసుకుంటాను. చనిపోయేటప్పుడు చివరి కోరికగా దేవుణ్ని అలాగే కోరుకుంటాను. చివరి కోరిక దేవుడు తప్పక తీరుస్తాడట గదా.... టా.... టా.... ఫరెవర్. ఇక మాట్లాడ లేక పోతున్నాను.... బై....' అంటూ వర్షిణి ఫోన్ పెట్టింది.

సుజిత్‌కు వెంటనే ఫోన్ చేసి విషయం క్లుప్తంగా చెప్పి బరువెక్కిన హృదయంతో ప్రయాణ హడావిడిలో మునిగిపోయింది సుధీర.

సుజిత్ ఉరుకులు పరుగుల మీద వచ్చేశాడు. రాగానే 'సుధీరా! నీకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాలి. అయితే నీవు బాగా అర్థం చేసుకోవాలి' అన్నాడు.

సుధీర అతనికళ్లలోకి చూస్తూ అంది. 'అజిత్ ఆశ్రితకు సవతి అన్నయ్య. మీ ప్రేమకు పూజా ఫలం. వర్షిణి మిమ్మల్ని రెండవ పెళ్లి చేసుకోనందుకు మీరు ఆమెను ఇంతవరకూ ద్వేషించారు. కనీసం కడసారి చూపులకైనా మీరు మేము అక్కడే ఉంటే బాగుంటుంది. ఇవేగదా ఆ రహస్య విషయాలు. ఇవన్నీ వర్షిణి నాన్న భరద్వాజ్ మీకు వ్రాసిన జాబు ద్వారా తెలిశాయి. ఆ జాబు మీ కోటు జేబులో దొరికింది. చనిపోతున్న వర్షిణి మీద నాకు సానుభూతి తప్ప అసూయగాని, సాధించాలన్న కోరికగాని లేదు. తొందరగా రెడీ కండి' అని సుధీర అంటుంటే సుజిత్ అప్రతిభుడయ్యాడు.

(అయిపోయింది)